
సత్యచిత్ర సమర్పించు

తాసిల్దారుగారి అమ్మాయి

స్క్రీన్ ప్లే, దర్శకత్వం కె.ఎస్.ప్రకాశరావు   నిర్మాతలు: సత్యనారాయణ, సూర్యనారాయణ



— నటీనటులు —

శోభన్‌బాబు, నాగభూషణం, జమున, చంద్రకళ

రాజబాబు, రమణారెడ్డి, రావి కొండలరావు

సాక్షి రంగారావు, రామారావు, నిర్మల, పుష్పకుమారి

ఝూన్సీ, జూ॥ వరలక్ష్మి, విజయలక్ష్మి

మాష్టర్ రాజకుమార్, హలం

* * * *

—* టెక్నీషియన్సు *—

కథ :	కావిలిపాటి విజయలక్ష్మి
మాటలు :	నంది
పాటలు :	ఆత్రేయ
మ్యూజిక్ :	కె. వి. మహదేవన్
కెమెరా :	యస్. వెంకటరత్నం
కళ :	శ్రీమతి మోహన
ఎడిటింగు :	బి. గోపాలరావు
దుస్తులు :	నారాయణమూర్తి
నృత్యములు :	చిన్ని, సంపత్
స్టిల్స్ :	సత్యం (జైహింద్ స్టూడియో)
ప్లేబాక్ :	ఘంటసాల, రాఘవులు, మోహన్‌రాజ్, సుశీల
నిర్వహణ :	జి. వి. కృష్ణారావు
మేకప్ :	రమేష్, మాధవరావు
ప్రెస్ పబ్లిసిటీ :	లక్ష్మి అడ్వర్‌టైజర్స్
స్టూడియో & లేబరేటరీ :	విజయ వాహిని స్టూడియోస్
ప్రొడ్యూసర్స్ :	సత్యనారాయణ, సూర్యనారాయణ
స్క్రీన్‌ప్లే & డైరెక్షన్ :	కె. యస్. ప్రకాశరావు

కథ

తాసిల్దారు వెంకట్రామయ్య....కూతురు మధుమతికి ఏరికోరి ఒక పెళ్ళి సంబంధం తెచ్చాడు ప్రసాదరావు అనే వరుడితో. మధుమతి ప్రసాదరావుని అంతకు ముందే ప్రేమించి ఉంది కనుక వెంటనే పెళ్లి జరిగింది. ఇద్దరూ కులాసాగ కాపురంచేశారు. వాళ్ళకొక కొడుకు కూడపుట్టాడు వాసు. ఇంతలో ఏదేవుడి కళ్ళు కుట్టినయ్యో అక్కడినుంచివాళ్ళ కథఅడ్డంతిరిగింది.

ప్రసాదరావు చెడుతిరుగుళ్లు తిరుగుతున్నాడని విని ఆవార్తయింటికి మోసుకొచ్చాడు తాసిల్దారు. మధుమతి నమ్మకపోగ తండ్రిని నిందించి తూలనాడింది. కాని ప్రసాదరావుని ఎవరో అమ్మాయితో సినిమాహాల్లో చూసింది. ఆ ఎవరో అమ్మాయి ప్రసాదరావుమీద పడి నవ్వులు కేరింతలు చేస్తూండడం కూడ చూసింది మధుమతి.

మధుమతి ప్రసాదరావుని నిలదీసింది. ప్రసాదరావుకి కోపం వచ్చి మధుమతిని కొట్టాడు. తాసిల్దారు ప్రసాదరావుని యింట్లోంచి గెంటేశాడు.

అటు తిరిగి యిటు తిరిగి ప్రసాదరావు కొన్నాళ్లు బస్ కండక్టరు చేసి ఆ తరువాత ఏవేవో వ్యాపారాలు చేసి బాగ గడించాడు. కాని....ఆడ తోడులేక మనిషి కక్ష, కోపం పెంచుకున్నాడు. మొగుడికిదూరమై మధుమతి కొడుకు వాసుని పెంచుకోడానికి ముప్పుతిప్పలు పడుతుంది.

వాసు స్కూల్ ఫైనల్ ప్యాసయ్యాడు. పైకి చదవాలని ఉంది. పెద్దమామయ్య సాయం కోరాడు....“కండక్టరు కొడుకు కలక్టరవుతాడా.... పో-పో” అన్నాడు. చిన్న మామయ్య మంచివాడేగాని చెట్టుకింద ప్లీడరు. తట్టుకోలేడు. విధిలేక వాసు ప్రసాదరావు దగ్గరకు దొంగతనంగ వెళ్ళాడు. కొడుకుని చూసి ప్రసాదరావుకి పోగొట్టుకున్న మమతలన్ని ఉబికి వచ్చినయి. పెళ్ళాంమీద కక్ష తీర్చుకునే అవకాశం దొరికినట్టు భావించి “సరే గాని” అన్నాడు. “కాని ఏమిటి” అని అడిగాడు వాసు తండ్రిని.

ప్రసాదరావు కొన్ని ఆంక్షలు, కొన్ని నిబంధనలు పెట్టాడు. “నిన్ను ఎ తిపొడిచినవాడికి బుద్ధి రావాలంటే కలెక్టరువి అయ్యేదాకనువ్వు చదవాలి. నన్నొదులుకున్నదానికెట్టా బుద్ధి రావాలో నేను చూసుకుంటాను. అయితే నేను చదివిస్తున్నట్టు ఎవరికీ తెలవకూడదు. ముఖ్యంగ మీ అమ్మ కసలు తెలవకూడదు.” అలాగేనని చిన్న మామయ్య యింట్లో ఉంటూ ఆయనే చదివిస్తున్నట్లు నటిస్తూ వాసు కలక్టరయ్యాడు.... (అంతేనా? అనుకుంటారేమో మీరు! కాదు. వాసు తలిదండ్రుల్ని ఎట్లా మళ్ళీ దగ్గరకు చేర్చాడో....ఏమిటో కథ....మీరు సినిమాలో చూడండి.) —★

పాట నెం. 1
ప్రసాదరావు :

రచన : ఆచార్య ఆత్రేయ
పాడినది : మోహనరాజు

కనబడని చెయ్యేదో నడుపుతోంది నాటకం
ఆ నాటకాన నువ్వూ నేను ఆటబొమ్మలం, కీలుబొమ్మలం
నాదీ నావాళ్ళనే తాళ్ళతో కడుతుంది
ఆ తాళ్ళు లాగి నీచేత తైతక్కలు ఆడిస్తుంది....
కనబడని చెయ్యికాదు నడిపేది నాటకం
కనబడుతూ నువ్వూ నేనే ఆడుతాము బూటకం
తలచింది జరిగిందంటె నీ తెలివేనంటావు
బెడిసిందా తలరాతంటూ విధిపై నెడతావు
మనము మనవాళ్ళనీ మాటల్లో అంటావు
నేనూ నేనన్న అహంతో తెంచుకోని పోతావు
॥కనపడని చెయ్యికాదు॥

కర్మను నమ్మినవాళ్ళెవరూ కలిమినిస్థిరమనుకోరు–కళ్ళుమూసుకోరు
మనసు తెలిసిన వాళ్ళెవరూ మమతచంపుకోరు–మనిషినోదులుకోరు
ఉన్నదాని విలువెరుగనివాళ్ళు పోగొట్టుకొని విలపిస్తారు –
॥కనపడని చెయ్యికాదు॥

మనిషిలాగ జీవించేది నీ చేతల్లోనే వుంది
మంచీ చెడు ఏదయిన నీ చేతుల్లోనే వుంది
కావాలని నిప్పు తాకితే చేయి కాలక మానదు
కాలినందుకు కర్మ అంటే గాయమేమో మానదు॥
॥కనపడని చెయ్యికాదు॥

పాట నెం. 2
పద్మజ :

రచన : ఆచార్య ఆత్రేయ
పాడినది : సుశీల

పాడమన్నావు ...
పాడుతున్నాను
నా మనసుకు తెలిసిందొకటే పాట–పాడుతున్నాను....

మనసును మార్చి పాడలేక-నా
మాటలే పాటగ మార్చాను
మాటల తోటి కదలని మనసు
పాటకు కదలి పలికేనేమో-ఏమో.... ... ॥పాడమన్నావు॥

చినుకులకు చిగురించును మోడు
పదునైతే మొలకెత్తును బీడు
నువ్వేమో పదును అదును తెలియదన్నావు
నేనేమొ పరుల సొమ్ము....కాలేకున్నాను.... ॥పాడమన్నావు॥

పాతపాటే పాడుతున్నా
నా లేత వలపే నీదన్నా-
మూసిన తలుపు యికనైనా
తీసిచూడు నేనున్నానేమో-ఏమో.........? ॥పాడమన్నావు॥

పాట నెం. 3 రచన . ఆచార్య ఆత్రేయ

వాసు, పద్మజ : పాడినది : రాఘవులు, సుశీల

ఆమె : అల్లరి చేసే వయసుండాలి -
ఆశలు రేపే మనసుండాలి -
ఏదీ లేని బావా నీతో ఏం చెయ్యాలి....?

అతడు : నేనేం చెయ్యాలి....?

ఆమె : నేనేం చెయ్యాలి....?

ఆమె : పిల్లగాలి వీస్తుంటె పైట యెగిరి పడుతుంటె
పచ్చికొబ్బరంటి పిల్ల పైనపైన పడుతుంటె
పలక్కుంటె ఉలక్కుంటె ఏం చెయ్యాలి....?

అతడు : పనికి రాదని ఒదిలెయ్యాలి

ఆమె : పనికొచ్చే దెప్పుడనో....? ॥అల్లరి॥

ఆమె : పట్టెమంచం వేసుకున్నా పట్టుపరుపు పరుచుకున్న
కనులకింత కునుకురాక మనసు కసలు కుదురులేక
రాతిరంత గడుస్తుంటె ఏం చెయ్యాలి....?

అతడు : పగలంతా పనిచెయ్యాలి

ఆమె : అదేమిటో నువ్వే చెప్పాలి? ॥అల్లరి॥

ఆమె : మంచిచీరకట్టు కొని మల్లెపూలు పెట్టుకొని
అద్దంలో చూచుకుంటె ఇంత అందమేందుకని
గుండెనిండా గుబుల్లే ఏం చెయ్యాలి....?

అతడు : పెద్దవాళ్ల తో చెప్పి పెళ్ళి చెయ్యాలి.

ఆమె : అయ్యో! ఈ మొద్దు స్వరూపానికి ఎలా చెప్పాలి? ॥అల్లరి॥

పాట నెం. 4 రచన : ఆచార్య ఆత్రేయ

పద్మజ : పాడినది : సుశీల

జాజిరి జాజిరి జాజిరి బావా
గాజుల గలగల వింటావా
గలగలలాడే గాజుల మోజులు
ఈ రోజైనా తెలుసుకుంటావా –

నిగనిగలాడే నీలికళ్ళలో నీడెవ్వరిదో చూస్తావా
గుబగుబలాడే గుండెలోపల గుబులెవ్వరిపై చెపుతావా?

రేపని మాపని ఆశలు పెడతావా
నీదేనని ఒప్పుకుంటావా
నేనంతటి వాడిని కానంటావా ? ॥జాజిరి॥

నిలవక ఎగిరే పైటకొంగును నీతో ముడేసుకుంటావా
పరుగులు తీసే పడుచును నీతో అడుగులేడు నడిపిస్తావా?

కంచము మంచము ఒక్కటి చేస్తావా?
నా వాడిగ వుండిపోతావా?
నీ కంతటి రాత లేదంటావా? ॥జాజిరి॥

పాట నెం. 5 రచన : ఆచార్య ఆత్రేయ

ప్రసాదరావు–మధుమతి : పాడినది : ఘంటసాల, సుశీల

అతడు: చకచకలాడే నడుముచూడు–నడుమును వూపే నడకచూడు
ఆమె : నడకను చూస్తూ వెనకబడే–యీ పడుచువానిలో పొగరూ చూడు
అతడు: కోలకన్నుల కుర్రదానా–నీ కోపంలోనే కోరికవుంది
ఆమె : కోరిక దాచిన కుర్రవాడా–నీ కొంటెదనంలో గమ్మత్తు వుంది

అతడు: కరినాగంటి జడచూడు–అది కాటేస్తేనే మగవాడు
ఆమె : సుడిగాలంటి మగవాడు–నన్ను చుట్టెయ్యాలి ఒకనాడు
అతడు: అది నిజమవుతుందన్నాను
ఆమె : నీ గడుసుతనాన్ని మెచ్చాను– ॥కోలకన్నుల॥
ఆమె : చెప్పలేక ఎన్నాళ్ళో దాచుకున్నాను–నువ్వొప్పుకోవని కొన్నాళ్ళు ఊరుకున్నాను–
అతడు: చెప్పలేనివి చెప్పేటందుకె కన్నులున్నాయి
ఆమె : అవి ఒప్పుకుంటె మనసులు రెండూ ఒకటవుతాయి–॥కోలకన్నుల॥
ఆమె : పిల్లను చూచిన అబ్బాయి–నీ పెళ్ళికి నేనూ వస్తాను
అతడు: పెళ్ళికి వచ్చే అమ్మాయి–నా పక్కన పీటే యిస్తాను –
ఆమె : నా మనసున పీటను వేశాను
అతడు: నీ మమతకు తాళికట్టాను ॥కోలకన్నుల॥

పాట నెం. 6 రచన : ఆచార్య ఆత్రేయ
ప్రసాదరావు-మధుమతి : పాడనది : ఘంటసాల, సుశీల

అతడు: నీకున్నది నేననీ – నాకున్నది నీవనీ
ఆమె : మనమింక కోరేది వేరేదీ లేదనీ
అతడు } కలిసిపోయాము యీనాడు
ఆమె } కలసి వుంటాము ఏనాడు ॥నీకున్నది॥
ఆమె : కొండల నంటి కోనలు వున్నాయి
కోనల కండగ కొండలు వున్నాయి
అతడు: ఎండ వానలు ఎన్నోచూచాయి
ఇలాగే నిన్నూ నన్నూ వుండమన్నాయి – ॥కలిసిపోయాము॥
అతడు: ఎన్నెన్ని వసంతాల సొగసు తెచ్చినావో
ఎన్నెన్ని సెలయేళ్ళ చలువై వెలిసావో
ఆమె : ఎన్నిసార్లు నీ యెదలో నన్ను దాచినావో
ఎన్ని జన్మలను బంధం మోసుకొచ్చినావో ॥కలిసిపోయాము॥
ఆమె : మనసే మనసుకు తెలిసిన కోవెలగా
మమతే మనము కొలిచే దైవముగా
అతడు: జీవితమే ఒక దీపారాధనగా
చెలిమే నువ్వూ నేనూ కోరే వరముగా – ॥నీకున్నది॥



స్క్రీన్‌ప్లే - దర్శకత్వం
కె.ఎస్.ప్రకాశరావు

నిర్మాతలు:
సత్యనారాయణ
సూర్యనారాయణ

సత్యచిత్ర సమర్పించు

తాసిల్దారుగారి అమ్మాయి

కథ:
కావిలిపాటి విజయలక్ష్మి

మాటలు:
యన్.ఆర్.నంది.

పాటలు:
ఆత్రేయ

సంగీతం:
కె.వి.మహదేవన్

ఫోటోగ్రఫీ:
యస్.వెంకటరత్నం W.I.C.A.

కూర్పు:
బి.గోపాలరావు.

కళ:
మోహన

సోల్ డిస్ట్రిబ్యూటర్స్ లక్ష్మి కంబైన్స్

